క్లుప్తంగా

రాగి జావా పంపిణీ



పంపిణీని ప్రారంభిస్తున్న ఎంపీపీ రమేశ్

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని యాపల్ గూడ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు రాగి జావా పంపిణీని ఎంపీపీ గండ్రత్ రమేశ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. రాగి జావా తాగడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జయంత్, హైస్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ జయరాం, వార్డు సభ్యుడు నాగన్న, ప్రధానోపాధ్యాయుడు తూరటి గంగన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గౌడ సంఘం సభ్యత్వ నమోదు చేపట్టాలి

ఆదిలాబాద్‌టౌన్: తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం సభ్యత్వ నమోదు చేపట్టాలని నాయకులు అన్నారు. గురువారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని పిట్టలవాడ ఆదివాసీ భవన్‌లో గౌడ కులస్తుల సమావేశం నిర్వహించారు. నిర్వాహకుడు రమేష్‌చందర్ గౌడ్ మాట్లాడుతూ.. వార్డుల వారీగా ఇన్‌చార్జిగా ఉన్నవారు బాధ్యతాయుతంగా సభ్యత్వ నమోదు చేపట్టాలని సూచించారు. సమావేశంలో బాలసాని నారాయణగౌడ్, సిద్దవేణి అంజన్‌గౌడ్, పోతారం నర్సాగౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగించొద్దు

బోథ్: ప్రజలు ప్లాస్టిక్ వినియోగించొద్దని హిందూ ధర్మ జాగరణ మండలి సభ్యులు అన్నారు. గురువారం మండలంలోని సొనాల ప్లాస్టిక్‌ను నివారించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ప్లాస్టిక్ కప్పులను వాడకుంగా గాజు పింగాణీ కప్పులు వాడాలన్నారు. ప్లాస్టిక్‌తో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చెట్లపెల్లి సదానందం, హిందూ ధర్మ జాగరణ మండలి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తపాలా సేవలు సద్వినియోగం చేసుకోవాలి

బోథ్: తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలని నిర్మల్ సబ్ డివిజన్ ఇన్‌చార్జి ఇన్‌స్పెక్టర్ సుజీత్ కుమార్ అన్నారు. గురువారం మండలంలోని సొనాలలో పోస్టాఫీస్‌ను తనిఖీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తపాలా సేవలను విస్తృతం చేస్తున్నట్లు పేర్కొన్నారు. తపాలా పొదుపు ఖాతా ఎస్బీ ద్వారా పీఎం కిసాన్ గ్యాస్ సబ్సిడీ వంటి సౌకర్యాలు పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో మహ్మద్ మునీర్, బీపీఎం శ్రీనివాస్, దయానంద్ పాల్గొన్నారు.

మహిళలు చట్టాల గురించి తెలుసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న న్యాయవాదులు

నేరడిగొండ: మహిళ చట్టాల గురించి తప్పనిసరిగా తెలుసుకోవాలని న్యాయవాదులు కుమ్మరి విజయకుమార్, ధర్మపాల్‌లు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నేరడిగొండ కేజీబీవీ, జూనియర్ కళాశాలల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. గ్రామాల్లో ఎవరైనా అన్యాయానికి గురైతే న్యాయ సహాయం పొందాలని సూచించారు. కోర్టు పీపీ మోహన్, సిబ్బంది స్రవంతి, సంగీత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు



క్రీడా పోటీల్లో పాల్గొన్న మహిళలు

కైలాస్‌నగర్: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని మున్సిపల్ నూతన భవనంలో సమాఖ్య ఆర్పీలు, సంఘ సభ్యులకు గురువారం క్రీడా పోటీలు నిర్వహించారు. ఖోఖో, కబడ్డీ, రాకింగ్ చైర్, క్యారం, షటిల్, చెస్ పోటీలు నిర్వహించారు. మహిళా సభ్యులు ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఈనెల 14న కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేస్తామని మెప్మా డీఎంసీ శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో టీఎంసీ భాగ్యలక్ష్మి, సీవోలు పన్నాలాల్, పండరి, గంగన్న, సునీత, డీఈవో జ్యోతి పాల్గొన్నారు.

సెల్‌తోనే కరెంట్ బిల్లు

- మీటర్ స్కాన్‌తో క్షణాల్లో బిల్లింగ్
- అందుబాటులోకి ఆండ్రాయిడ్ బిల్లింగ్ సిస్టం
- ఆన్‌లైన్‌లో చెల్లించేలా మేసేజ్

కైలాస్‌నగర్: విద్యుత్ బిల్లుల వసూళ్లలో విద్యుత్‌శాఖ కొత్త కొత్త సంస్కరణలను ప్రవేశపెడుతుంది. ప్రస్తుతం అమల్లో ఉన్న స్పాట్ బిల్లింగ్ విధానానికి స్వస్తి పలుకుతూ ఆండ్రాయిడ్ మొబైల్ బిల్లింగ్‌కు శ్రీకారం చుట్టింది. సెల్‌ఫోన్‌ను విద్యుత్ మీటర్‌తో స్కాన్ చేయడం ద్వారా కరెంట్ వినియోగాన్ని పక్కాగా లెక్కిస్తోంది. తాజా ఈ విధానంతో విద్యుత్ బిల్లుల అక్రమాలకు చెక్ పడనుండగా, బిల్లుల నమోదు ప్రక్రియ వేగవంతం కానుంది. వినియోగదారుల సెల్‌ఫోన్‌లకు సమాచారం రానుండడంతో బిల్లుల చెల్లింపు సైతం సులభతరం కానుంది.

జాప్యానికి అవకాశం లేకుండా..

విద్యుత్ రీడింగ్ నమోదులో జాప్యాన్ని తగ్గించే దిశగా విద్యుత్‌శాఖ చర్యలు చేపట్టింది. సెల్‌ఫోన్ సాయంతో రీడింగ్ నమోదు చేసే విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. గతేడాది డిసెంబర్ వరకు స్పాట్ బిల్లింగ్ యంత్రాలతో రీడింగ్ తీసేవారు. ఈవిధానంలో కొన్ని సమస్యలు తలెత్తేవి. రీడింగ్ వివరాలు యంత్రంలో నమోదైన తరువాత కంప్యూటర్ సర్వర్‌లో నిక్షిప్తం చేసేవారు. దీంతో జాప్యం జరిగేది. ఒక్కోసారి రీడింగ్ నమోదులో పొరపాట్లు తలెత్తి బిల్లుల్లో హెచ్చుతగ్గులు నమోదయ్యేవి. దీనిపై వినియోగదారులు స్పాట్ బిల్లింగ్‌కు వచ్చే వారిపై ఆగ్రహం వ్యక్తం చేసేవారు. అలాగే స్పాట్ బిల్లింగ్ యంత్రం పాడైతే రోజుల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి. ఇలాంటి వాటికి చెక్ పెడుతూ వినియోగదారులకు రీడింగ్‌కనుగుణంగా పక్కాగా బిల్లులు జారీ చేసే విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చారు. దీని ద్వారా పక్కాగా బిల్లు రావడంతో వినియోగదారులకు లబ్ధి చేకూరనుంది.



సెల్‌ఫోన్‌తో మీటర్ స్కాన్ చేస్తున్న సిబ్బంది

యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లు..

విద్యుత్‌శాఖ కొత్తగా తీసుకొచ్చిన ఆన్‌డ్రాయిడ్ మొబైల్ బిల్లింగ్ సిస్టంతో సెల్‌ఫోన్‌తోనే మీటర్ రీడింగ్ నమోదవుతుంది. దీని కోసం బిల్లింగ్ సిబ్బందికి ప్రత్యేక యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌లు కేటాయించారు. సెల్‌ఫోన్‌లో యాప్‌ను తెరిచి మీటర్ వద్ద ఉంచగానే విద్యుత్ వినియోగం అందులో నమోదువుతుంది. విద్యుత్ సంస్థ సర్వర్‌కు వెళ్లి నిక్షిప్తం అవుతుంది. నిమిషాల వ్యవధిలోనే వినియోగదారుల సెల్‌ఫోన్‌కు తమ బిల్లుల వివరాలు తెలిపే మేసేజ్ అందుతుంది.

విద్యుత్ కనెక్షన్ల వివరాలు..

జిల్లాలో విద్యుత్ కనెక్షన్లు	2,65,08
స్పాట్ బిల్లింగ్ ఆపరేటర్లు	86
ప్రతినెలా వసూలయ్యే బిల్లులు	రూ. 10.22 కోట్లు

బిల్లుల జారీ సులభతరం



సెల్‌ఫోన్ స్కాన్‌తో బిల్లుల జారీ ప్రక్రియ ఎంతో సులభతరం కానుంది. సెకన్ల వ్యవధిలోనే బిల్లు రానుండంతో ప్రక్రియ వేగవంతంగా సాగనుంది. సెల్‌ఫోన్ డేటా ఈబీఎస్ డేటాకు వెళ్లి అప్‌లోడ్ అవుతుంది. వినియోగదారులు ఆన్‌లైన్ చెలింపులకు అవకాశం ఏర్పడుతుంది.

– కె.సంపత్‌కుమార్, విద్యుత్‌శాఖ ఎస్‌ఈ

రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు

ఇచ్చోడ: రైతుల అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తోందని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో రూ. 40 లక్షలతో నిర్మించనున్న వ్యవసాయ సహకార సంఘం భవనానికి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సహకార పాలకవర్గ సభ్యులు రైతుల సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నిమ్మల ప్రీతంరెడ్డి, బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ ఏనుగు కృష్ణారెడ్డి, సహకార సంఘం చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, జాహెద్, ఉప సర్పంచ్ లోక శిరీష్‌రెడ్డి, ముస్తాఫా, రాథోడ్ ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికత అలవర్చుకోవాలి

నేరడిగొండ: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. గురువారం మండలంలోని వడూర్‌లో శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠాపన, పంచముఖి, ఆంజనేయ, విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. నిత్యం దేవుడిని స్మరించడంతో మనస్సుకు శాంతి చేకూరుతుందన్నారు. గ్రామాల్లో ఆలయాలు ఎప్పుడు భక్తులతో కిటకిటలాడాలన్నారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్, తెలంగాణ రాష్ట్ర లెక్చరర్ల సంఘం ప్రధాన కార్యదర్శి జాదవ్ బలరాం, సర్పంచ్ గాదె సమత, ఎంపీటీసీ పండరి, వీడీసీ చైర్మన్ చంద్రశేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బోథ్ ఎమ్మెల్యే బాపురావు

రైతులకు సౌకర్యాలు కల్పిస్తాం



రైతులతో మాట్లాడుతున్న రుక్మాన్‌సింగ్

బోథ్: బోథ్ మార్కెట్ యార్డులో రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ రుక్మాన్‌సింగ్ అన్నారు. గురువారం శనగ కొనుగోళ్లను పరిశీలించారు. వీధిలైట్లను ఏర్పాటు చేయాలని సెక్రటరీ రాముకు సూచించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ప్రశాంత్, డైరెక్టర్ పోశెట్టి, టీఆర్‌ఎస్ మండల కన్వీనర్ నారాయణ రెడ్డి, మునేశ్వర్, సోమన్న పాల్గొన్నారు.

నీటి నిల్వలు తగ్గాయి

బోథ్: ప్రాజెక్టులల్లో పూడికతీత తీయకపోవడంతో భారీ వర్షాలు కురిసినా.. ప్రాజెక్టులల్లో నీరు నిల్వ లేదని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. నీటి పారుదల శాఖ అధికారుల నిర్వహణ లోపం కారణంగా నీరు నిల్వలేని పరిస్థితి నెలకొందన్నారు. రైతులు వేసిన పంటలకు నీరు అందక ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. పూడికతీతతో పాటు కాల్వలకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్, నాజర్ అహ్మద్, సీనియర్ నాయకులు రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎంఐఎం ఎమ్మెల్యే

ఆదిలాబాద్‌టౌన్: మైనార్టీ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంఐఎం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మెహరాజ్ అన్నారు. పదో తరగతి విద్యార్థుల కోసం ఎంఐఎం ఆధ్వర్యంలో ముద్రించిన ఆల్‌ఇన్ వన్ పుస్తకాలను గురువారం పట్టణంలోని బాలక్ మందిర్ పాఠశాలలో పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యతోనే సమాజంలో గుర్తింపు ఉంటుందని, సమయాన్ని వృథా చేసుకోకుండా చదువుపై దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నజీర్ అహ్మద్, నాయకులు రాషద్ ఉల్ హక్, షకీల్ అహ్మద్, షానవాజ్ రహమాన్, మహమ్మద్ రోహిత్, షాహిద్ ఖాన్, అశోక్, ఆసిఫ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఆసుపత్రిలో కు.ని ఆపరేషన్లు

బోథ్: మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో 11 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, రెండు సిజేరియన్ ఆపరేషన్లు నిర్వహించినట్లు బోథ్ సూపరింటెండెంట్ రాజనాల రవీంద్ర ప్రసాద్ గురువారం తెలిపారు. సిజేరియన్ చేసిన తల్లిబిడ్డలు ఆరోగ్యంగా ఉన్నారని, ప్రసూతి వైద్య నిపుణులు శైలజ, వైద్యులు చైతన్య, మిథిలేష్‌ల ఆధ్వర్యంలో ఆపరేషన్స్ నిర్వహించినట్లు పేర్కొన్నారు.

సన్మానం

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని మామడిగూడ బాలికల ఆశ్రమ పాఠశాలలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఏటీడీవో నిహారికను మామిడిగూడ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు సన్మానించారు. ఆటలు, పాటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు అశోక్, ఎస్‌సీఆర్‌పీలు నగేశ్, శంకర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జిని కలిసిన నాయకులు

తలమడుగు: ఆదిలాబాద్‌కు గురువారం తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి మానిక్‌రావు ఠాక్రే వచ్చిన సందర్భంగా జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి, ఎంపీపీ కల్యాణం లక్ష్మి రాజేశ్వర్, ప్రకాష్‌రావు కలిసి అభినందనాలు తెలిపారు. కాంగ్రెస్ బలోపేతానికి చేస్తున్న కృషిని వివరించారు. పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కష్టపడుతున్నామని వివరించారు.

చలివేంద్రం ప్రారంభం

తాంసి: మండల కేంద్రంలో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గురువారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. బస్టాండ్ వద్ద సర్పంచ్ కృష్ణ, ఆటో యూనియన్ నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బీసీ సంఘ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, ఆటో యూనియన్ అధ్యక్ష, ఉపాధ్యక్షుడు జైజవాన్, శ్రీనివాస్, సభ్యులు దీపక్, సతీష్, భాగవాండ్లు పాల్గొన్నారు.

పరామర్శ

నేరడిగొండ: నిర్మల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ కొరిపెల్లి విజయలక్ష్మి తండ్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. గురువారం బాధిత కుటుంబసభ్యులను ముథోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పరామర్శించారు. మండలంలోని తర్నం గ్రామంలో గల వారి నివాసానికి చేరుకొని ఎర్ర గంగారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఆదిలాబాద్ జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు లోక భూమారెడ్డి, ఐటీడీఏ చైర్మన్ లక్కేరావు, గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్యామ్ నాయక్, బాలూరి గోవర్ధన్ రెడ్డి, తదితరులు పరామర్శించారు.

సమాచారం

12న సీవోఈ ప్రవేశ పరీక్ష

ఇచ్చోడ: మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో ఈనెల 12న సీఈవో 2023 ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ పరీక్ష కేంద్రంలో నిర్మల్ జిల్లా కేంద్రానికి చెందిన అభ్యర్థులకు కేటాయించినట్లు పేర్కొన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో అసిఫాబాద్ అని తప్పుడు ముద్ర పడిందన్నారు. అసిఫాబాద్ పేరున్న అభ్యర్థులు గమనించి ఇచ్చోడ కేంద్రానికి హాజరు కావాలని కోరారు. ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందన్నారు. వివరాలకు 94909 57300 సంప్రదించాలని కోరారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ఇంద్రవెల్లి: మండల సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జి ఎండీపీవో వేణు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ పోటే శోభాబాయి అధ్యక్షన నిర్వహించే సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 11:30 గంటలకు ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. మండల అధికారులు ప్రగతి నివేదికలతో హాజరు కావాలని కోరారు.

అటెన్షన్ ప్లీజ్..

తెరుచుకోని గ్రంథాలయం

నార్నూర్: మండల కేంద్రంలోని గ్రంథాయానికి రెగ్యులర్ పర్యవేక్షకుడు లేక పోవడంతో పాఠకులు ఇబ్బంది పడుతున్నారు. ప్రతీరోజు దిన పత్రికలు చదవడానికి గ్రంథాలయానికి వెళ్లతే తాళం వేసి ఉంటుందని వాపోతున్నారు. అధికారులు స్పందించి గ్రంథాలయానికి రెగ్యులర్ పర్యవేక్షకుడిని నియమించాలని పాఠకులు కోరుతున్నారు.

- సంబంధిత అధికారి: రాపల్లి ఆశన్న, ఎంఈవో, ఫోన్: 94935 36142



బోథ్‌ను అభివృద్ధి చేయండి

- సాక్షి కథనాన్ని ట్వీట్ చేసిన మండల వాసులు
- సీఎంవో కార్యాలయం, కేటీఆర్, కలెక్టర్‌కు ట్వీట్

బోథ్: 'నియోజకవర్గంపై చిన్నచూపు' అనే శీర్షికతో గురువారం సాక్షిలో ప్రచురితైమన కథనాన్ని బోథ్ మండలవాసులు సీఎం కేసీఆర్ కార్యాలయం, కేటీఆర్, జిల్లా కలెక్టర్‌కు ట్వీట్ చేశారు. ఒకప్పుడు తాలూకా కేంద్రంగా వెలుగొందిన బోథ్ ఇప్పుడు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, బోథ్‌ను అభివృద్ధి చేయాలని కోరారు. పదుల సంఖ్యలో యువకులు ట్వీట్ చేశారు. వేముల కిష్టయ్య, మీర్ ఇర్షద్ అలీ, షేక్ ముఫీజ్, శ్రీకాంత్, బోనగిరి కిరణ్ కుమార్, ఇప్ప లక్ష్మణ్‌తో పాటు పలువురు ట్వీట్ చేసిన వారిలో ఉన్నారు. ఈసందర్భంగా బోథ్ డెవలప్‌మెంట్ ఫోరం పేరిట ఉద్యమానికి సిద్ధమవుతామన్నారు. తరలిన కార్యాలయాన్ని వెనక్కి రప్పించడం, ఉన్న కార్యాలయాలకు భవనాలు నిర్మించడం, అలాగే డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.



kistaiah Vemula @vkistaiah93 · 3s

ఒకప్పుడు రెవిన్యూ డివిజన్ గా విరాజిల్లిన ఆదిలాబాద్ జిల్లా బోథ్ తాలూకా ఇప్పుడు వెల వెల పోయిన మారుమూల గ్రామంగా మారిపోయింది, దీనికి కారణం బోథ్ ప్రజలకు ఇప్పటికి అర్థం కాని విషయం,ఈ అసెంబ్లీ సెగ్మెంట్ గెలిచినా, నాయకులు ఒక లెవల్లో వున్నారు కానీ మా బోథ్ ఇదిగో ఇలా ఉంది🙏

నియోజకవర్గంపై చిన్నచూపు!

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

తలమడుగు: ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని జెడ్పీటీసీ గోక గణేశ్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతువేదికలో బదిలీపై వెళ్తున్న తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్‌కు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ వనజారెడ్డికి ఘన స్వాగతం పలికారు. విధి నిర్వహణలో చేసిన పనులకే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కల్యాణం లక్ష్మి రాజేశ్వర్, ఎంపీడీవో రమాకాంత్, సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్ పోతరెడ్డి, డీటీ సంతోశ్, మొట్టె కిరణ్‌కుమార్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌ను సన్మానిస్తున్న అధికారులు, నాయకులు

మావల తహసీల్దార్‌గా ఇమ్రాన్‌ఖాన్



పుష్పగుచ్ఛం అందజేస్తున్న డీటీ, సిబ్బంది

ఆదిలాబాద్‌రూరల్: మావల మండల తహసీల్దార్‌గా ఇమ్రాన్ ఖాన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు డీటీ ప్రవీణ్, ఆర్‌ఐ హన్మంతు, అమృత్, వినోద్‌లు పుష్పగుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు. ఇక్కడ తహసీల్దార్‌గా పని చేసిన వనజారెడ్డి తలమడుగుకు మండలానికి బదిలీపై వెళ్లారు.

ఇంద్రవెల్లి తహసీల్దార్‌గా గంగాధర్



గంగాధర్

ఇంద్రవెల్లి: ఇంద్రవెల్లి మండల తహసీల్దార్‌గా గంగాధర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన తహసీల్దార్ ముంజం సోము బదిలీపై బజార్‌హత్నూర్ మండలానికి, బజార్‌హత్నూర్ తహసీల్దార్ గంగాధర్ ఇంద్రవెల్లి బదిలీపై వచ్చారు. నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఆర్‌ఐ మెస్రం లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు సన్నద్ధం కావాలి

నేరడిగొండ: పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని రాష్ట్ర కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, కె.నర్సయ్యలు అన్నారు. గురువారం నేరడిగొండ జెడ్పీఎస్ఎస్ పాఠశాలను సందర్శించారు. సందర్భంగా విద్యార్థులు పరీక్షలకు సిద్ధమయ్యారని అని ఆరా తీశారు. పరీక్షలు ఎలా రాయాలనే దానిపై వివరించారు. పట్టుదల, తపన, ప్రణాళికతో ప్రయత్నిస్తే విజయ శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుకున్నప్పుడే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి మార్కులు సాధించాలని సూచించారు. త్వరలో జరగబోయే పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు ఎలా సిద్ధమవ్వాలో వివరించారు. కార్యక్రమంలో ఏఎంవో పి.అశోక్, ఎంఈవో భూమారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సూచనలు చేస్తున్న సభ్యులు

వైభవంగా హనుమాన్ విగ్రహావిష్కరణ

తాంసి: మండలంలోని పొన్నారి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హనుమాన్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. వేద పండితులు ధూబే శ్రీకాంత్ శర్మ, అనూజ్, దుర్గధాస్‌ల మంత్రోచ్ఛరణల మధ్య విగ్రహ ప్రతిష్ఠ, పూర్ణాహుతి, కుంభాభిషేకం నిర్వహించారు. అనంతరం 18 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు దంపతులు విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. తాంసి, భీంపూర్, నేరడిగొండ జెడ్పీటీసీలు రాజు, సుధాకర్, అనిల్ జాదవ్ హాజరై దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంజీవ్ రెడ్డి, వైస్ ఎంపీపీ రేఖరఘు, ఉప సర్పంచ్ అశోక్, భక్తులు పాల్గొన్నారు.



విగ్రహం వద్ద పూజలు చేస్తున్న భక్తులు

ఐటీఐలో వివిధ కోర్సుల్లో శిక్షణ

ఆదిలాబాద్‌అర్బన్: ప్రధానమంత్రి కౌషల్ వికాస్ యోజన ద్వారా ఐటీఐలో వివిధ కోర్సుల్లో స్వల్పకాలిక నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ సుజాత ప్రకటనలో తెలిపారు. వెబ్‌సైట్ www.pmkvy.skillindia.gov.in రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. శిక్షణకు 15 ఏళ్ల నుంచి 45 ఏళ్ల వయసు ఉన్న వారు అర్హులన్నారు. ఈనెల 31లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. బయోమెట్రిక్ అటెండెన్స్ ద్వారా క్లాసులు జరుగుతాయని, శిక్షణ ముగిశాక పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు.

అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ

ఆదిలాబాద్‌రూరల్: మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని అంకోలి ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ ఇచ్చారు. ఐసీడీఎస్ సీడీపీవో వనజా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడం ద్వారా ఉన్నత విద్యను బలోపేతం చేయగలుగతామన్నారు. అంగన్‌వాడీ టీచర్లు శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు నీరజ, రూప, లక్ష్మి, విజయలక్ష్మి, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు నరేందర్ రెడ్డి, మహిత స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా దినోత్సవం



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న సభ్యులు

బోథ్: మండలంలోని కౌఠ(బి) గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మహిళా ఉపాధ్యాయురాలిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిలకడి రవీందర్, యూత్ సభ్యులు అబ్దుల్ రవూఫ్, మల్లెపూల మణికంఠ, అల్మాస్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.